# రష్యస్ రాష్ట్రపతి వ్లాదిమిర్ పుతిస్ తో ప్రధాన మంత్రి టెలిఫోస్ సంబాషణ

మార్చ్ 18, 2014

ఈ రోజు సాయంత్రము 7.30 గంటలకు రష్యన్ రాష్ట్రపతి వ్లాదిమిర్ పుతిన్ ప్రధాన మంత్రికి టెలిఫోన్ చేసి ఆయనతో ఉక్రయిన్ లో వుత్పన్నమవుతున్న పరిస్తితులు మరియు కృమేయ లో ఇటీవలీ రేఫెరెండుమ్ గూర్చి చర్చించారు.

ఉక్రయిన్ లో ఇటీవలి పరిణామాల పై రష్యా ధోరణిని తమకు వివరించినందుకు ప్రధాన మంత్రి రాష్ట్రపతి పుతిన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఐక్యత మరియు ప్రాదేశిక సమగ్రత వంటి విషయాల పై భారత దేశము యొక్క సడలని రీతి ని ఆయన నొక్కి వక్కాణించారు. అన్నీ వర్గాలు సంయమనము పాటించి మరియు నిర్మాణాత్మక ధోరణి లో పని చేసి, ఆ ప్రాంతములోని అన్నీ దేశాల చట్ట బద్ధమైన ఆశలను రక్షించే ఇంకా ఐరోపా మరియు ఆపిన దీర్ఘ కాలిక శాంతిని మరియు స్థిరత ను నిర్ధారించే రాజకీయ మరియు దౌత్య పరిష్కారాలను కనుగోనాలని, ప్రధాన మంత్రి ఆశను వ్యక్తము చేశారు.

ప్రధాన మంత్రి మరియు రాష్ట్రపతి పుతిన్, భారత్-రష్యా ల మధ్య వున్న దగ్గరి సంబంధాలను మరియు పరస్పర లాభకరమైన భాగస్వామ్యాన్ని గూర్చి చర్చించి, తమ ప్రత్యేక ఇంకా విశేషమైన వ్యూహాత్మక భాగస్వామ్యమునకు రెండు దేశాలు ఇచ్చే ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. ఇటీవలి సంవత్సరాలలో భారత్-రష్యా వ్యూహాత్మక భాగస్వామ్యమును మరింత తీవ్రతరము మరియు బల పరచటములో రాష్ట్రపతి పుతిన్ యొక్క వ్యక్తిగత నేతృత్వానికి ప్రధాన మంత్రి ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

న్యూ ఢిల్లీ
మార్చ్ 18, 2014